శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# చేజర్లలో నేడు మంత్రి ఆనం పర్యటన



**చేజర్ల, జులై 2, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వ విజయాలను ప్రతి గడపకు తెలియజేసే క్రమంలో భాగంగా గురువారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేజర్లలో పర్యటించనున్నారు. ఉదయం 9.30 గంటలకు చేజర్ల బస్టాండ్ సెంటర్లో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. అనంతరం చేజర్ల గ్రామ కొలను కోసం కోటి 20 లక్షల రూపాయలతో ఆధునీకరణ పనుల కోసం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే చేజర్ల దక్షిణ వీధి, బీసీ, బజారు వీధి, చేజర్ల గ్రామ ఎస్టీ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వ సుపరిపాలన గురించి వివరిస్తారు. ఆర్యవైశ్య వీధులలో ఆర్యవైశ్యులతో సుపరిపాలన గురించి చెబుతారు. ఎస్సీ కాలనీ, ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణం వద్ద సిమెంటు రోడ్లు వలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేస్తారు. పీహెచ్సీ ఆవరణలో 50 లక్షలతో నిర్మించిన నూతన ల్యాబ్ భవనాలను ప్రారంభిస్తారు. దేవాదాయ శాఖ పరిధిలోని చెన్నకేశవస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12గంటలకు చేజర్ల బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ముసునూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**కావలిరూరల్, జులై 2 ప్రభాతవార్త** రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా కావలి 15వ వార్డులోని ముసునూరులో నిర్వహించే డోర్ టు డోర్ కార్యక్రమంలో బుధవారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగుమాటికి టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికి పూలమాలలతో, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. మహాలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే దగుమాటి కోరారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వసంక్షేమపథకాలను ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ముసునూరులోని గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమపథకాలను వివరించడం జరిగింది. సంక్షేమపథకాల విషయంలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిశోర్బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబూరావు, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ళు అందించిన జనసేనపార్టీకి చెందిన ఎన్ఆర్ఐ దంపతులు



**ఆత్మకూరు, జులై 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి పిలుపుమేరకు పి-4 విధానంలో భాగమైన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి జనసేన పార్టీకి చెందిన ఎన్ఆర్ఐ దంపతులు విద్యార్థులకు సైకిళ్ళు ఉచితంగా అందించారు. ఈ సైకిళ్ళను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఇది కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం , జనసేన, బిజెపి ల ఆలోచనా విధానాలతో ఏర్పడిన కూటమి ప్ర జల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డిఎ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అందరిని కలుపుకొని అభివృద్ధి పథంలో పయనించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన విధానంతో ముందుకు సాగుతుందన్నారు. బూత్స్థాయి నుంచి కూడా మూడు పార్టీల నేతలు భాగస్వామ్యమై ఏడాది కాలంలో మన ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని , వారి సూచనలు, సలహాలు తీసుకొని మరింత ముందుకు సాగాలని మంత్రి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఎన్ఆర్ఐ దంపతులను మంత్రి అభినందించారు. మరో మార్గదర్శి మర్రిపాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కటారి రమణయ్యను కూడా ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో జనసేననేత ,ఎపి టిడ్కో చైర్మెన్ వేములపాటి అజయ్కుమార్, పలువురు ప్రముఖులు , అధికారులు పాల్గొన్నారు.

## బెజవాడ బుజ్జిమ్మ పాఠశాల రిజల్ట్ అద్భుతం

## బెజవాడ బుజ్జమ్మ మానాన్నమ్మ : నరేష్ చంద్రారెడ్డి



**బుచ్చి జులై 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని బెజవాడ బుజ్జమ్మ బాలికోన్నత పాఠశాలలో 970 మంది బాలికలు చదువుకుంటున్నారంటే నాకు ఎంతో ఆనందంగా ఉందని బెజవాడ నరేష్ చంద్రారెడ్డి తెలిపారు. ఈ పాఠశాలను మా నాన్నమ్మ బెజవాడ బుజ్జిమ్మ పేరుతో నిర్మించడం జరిగిందని ఆయన పేర్కున్నారు. పదోతరగతిలో 6 వందల మార్కులకు 596 మార్కులు సాధించిన విద్యార్దులు ఉన్నారంటే ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్దుల పట్ల తీసుకుంటున్న శ్రద్ద అద్భుతమని ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయురాలు సుజాతను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభ్యున్నతికి పూర్తి స్దాయిలో తమ కుటుంబసభ్యులు కృషి చేస్తారాని తెలిపారు. అలాగే పాఠశాలలో చదివి ఉన్నత స్దితిలో ఉన్న పూర్వ విద్యార్దినులు కూడా పాఠశాలను పరిశీలించి పాఠశాల అభ్యున్నతికి సహకరించాలని ఆయన కోరారు. అలాగే ఇటువంటి పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆయన పాఠశాలను పరిశీలించారు. మౌళిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.



# ఢిల్లీ వెళ్ళిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, జులై 2, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ రెండు రోజులు పర్యటనకై ఢిల్లీ వెళ్లారు. ఎలక్షన్ శిక్షణ కార్యక్రమం నిమిత్తం జిల్లా కలెక్టర్ డిల్లీ వెళ్ళారు. తిరుగు ప్రయాణం శనివారం ఉండొచ్చు అప్పటి వరకు జిల్లా బాధ్యతలు రెండు రోజులు పాటు జిల్లా జాయింట్ కే.కార్తీక్ చేపట్టనున్నారు.

# కూటమి ప్రభుత్వ తొలి ఏడాది సుపరిపాలన అద్భుతం



- నెల్లూరు 13వ డివిజన్లో పర్యటించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- ఇంటింటికి వెళ్లి తొలి ఏడాది కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరించి కరపత్రాలు పంపిణీ చేసిన మంత్రి
- మహిళలకు, రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన రాష్ట్ర మంత్రి నారాయణ
- అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు
- 13వ డివిజన్లో మంత్రి నారాయణకు ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజలు



**నెల్లూరు, జులై 2, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్ యలమవారిదిన్నె నుంచి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేపట్టారు. డివిజన్లోని ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మంత్రి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాన్ని ప్రతి ఇంటి సభ్యునికి అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి నారాయణ ప్రజలను కోరారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డివిజన్కు విచ్చేసిన మంత్రి నారాయణకు స్థానికులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేస్తూ.. మంత్రి నారాయణ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఇంటింటికి టీడీపీ కార్యక్రమంతో పండుగ వాతావరణం కనిపించిందన్నారు. 13వ డివిజన్లోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల గురించి వివరించే క్రమంలో ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిదని తెలియజేశారు. ప్రతి ఇంటికి మూడు, నాలుగు ప్రభుత్వ పథకాలు చేరాయని సంతోషం వ్యక్తం చేశారు. దీంతో లబ్ధిదారుల ఆనందానికి అవధుల్లేవని తెలిపారు. కూటమి ప్రభుత్వ తొలి ఏడాది పాలనలో ప్రజలంతా చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ఇదే క్రమంలో ప్రజల వద్ద నుంచి ఏమైనా సమస్యలు ఉంటే కూడా అడిగి తెలుసుకుంటున్నామని చెప్పారు. అవకాశం ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించామన్నారు. గత ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకున్నారని తెలిపారు. ఏడాదిగా రాష్ట్రం చాలా ప్రశాంతంగా ఉందని ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఇళ్ళు చుట్టుముట్టడాలు, గోడలుదూకి వెళ్లి అరెస్టులు చేసే పరిస్థితి ఇప్పుడు లేదని ప్రజలే అంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాహకం వల్ల అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడుతోందన్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూ పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలియజేశారు. తల్లికి వందనం నిధులు అకౌంట్లలో పడ్డాయన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ హామీ నెరవేర్చారని అన్నారు. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరించాం అని హర్షం వ్యక్తం చేశారు. మాట ప్రకారం పెన్షన్ 4 వేల రూపాయలకు పెంచి ఇస్తున్నామని తెలిపారు. అతి త్వరలో మహిళలకు ఉచిత బస్సు ఆగష్టు నుంచి అమలు చేయబోతున్నారని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు మూడు విడతల్లో 20 వేలు ఇవ్వబోతున్నారన్నారు. పేదల అభ్యున్నతి కోసం పీ4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టారని మంత్రి తెలియజేశారు. సీఎం పిలుపుతో మార్గదర్శకులు ముందుకొస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు ఓపిక పడితే మేనిఫెస్టో హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, డివిజన్ నాయకులు కాయల తిరుపతి, ఊటుకూరు చంద్ర, కాయల ప్రసాద్, కాయల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి నిర్వచనం చంద్రబాబునాయుడు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మారధం : ఎమ్మెల్యే



**బుచ్చి జులై 2 ప్రభాతవార్త** అభివృద్ధి, సంక్షేమానికి నిర్వచనం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొనియాడారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ లోని 6 వవార్డు, 17 వవార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మొదటి రోజు ఆమె ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డితో కలిసి ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో తెలుగుదేశం పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు అందాయా లేదా అని తెలుసుకున్నారు, ప్రజల నుండి మంచి స్పందన రావడం జరిగిందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమర్ధవంతమైన నాయకుడలని ఆమె ప్రశంసించారు. గత ప్రభుత్వం 5 సంవత్సరాలలో వెయ్యి రూపాయాలు అంచలంచలుగా వేసే చంద్రబాబునాయుడు ఒక్కసారి వెయ్యి రూపాయాలు పెన్షన్ పెంచారని ఆమె ప్రశంసించారు. ఒక్క క్లాస్కు ఒక్క టీచర్ అన్న విధానాన్ని తీసుకొని రావడం ఇంట్లో ఉన్న పిల్లలందరికి తల్లికి వందనం వేయడం విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ఘనత అని ఆమె కొనియాడారు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పల్లె పండుగ నిర్వహించి పంచాయితీలకు రావలసిన నిధులు ఇచ్చి గ్రామాభివృద్ధి చేశారని ఆమె ప్రశంసించారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి సహకారంతో ,రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారని ఆమె ప్రశంసించారు. ఒక్కసంవత్సరంలోనే రాష్ట్రంలో అనూహ్య రీతిలో అభివృద్ధి సంక్షేమం రెండు సమపాళ్ళలో చేసుకుంటు వెళుతున్నారని ఆమె తెలిపారు.

❖ సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మారధం పడుతున్నారని అన్నారు. సంవత్సరంకి ముందు అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిలో పెడుతున్నారని అన్నారు. 5 సంవత్సరాలు టిడిపి నాయకులు,కార్యకర్తలు జెండా మోసి రాష్ట్రంలో టిడిపి పార్టీని,కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలుగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



❖ ఈకార్యక్రమంలో చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, కమలాకం రెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, మోర్ల మురళీ సుప్రజా, టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, వైస్ చైర్పర్సన్ యరటపల్లి శివకుమార్రెడ్డి, రూరల్ అద్యక్షులు బెజవాడం వంశీ, కౌన్సిలర్ రహమత్,కౌన్సిలర్ వైష్ణవి, తాళ్ళ నరసింహస్వామి, వింజం రామానాయుడు, నెల్లూరు ప్రభాకం రెడ్డి, గౌరవాద్యాక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,కౌన్సిలర్ రాచూరు సత్యం, దొడ్ల కోదండరామిరెడ్డి ,కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, మైనార్టీ నాయకులు పఠాన్ మహబూభాషా, అక్తర్, షబ్బీర్, మైనార్టీనాయకులు షబ్బీర్, షేక్ ఫర్వీనా, వల్లూరు శ్రీనివాసులు, ఇప్పగుంట సుధాకర్రెడ్డి పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

# నియోజకవర్గంలోని 278 ఎలక్షన్ బూత్ల్లో ప్రారంభమైన తొలి అడుగు



## ముస్తాపురంలో లాంచనంగా ప్రారంభించిన మంత్రి ఆనం

**ఆత్మకూరు, జులై 2, ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలోని 278 ఎలక్షన్ బూత్ల్లో అట్టహాసంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1వవార్డుకు చెందిన ముస్తాపురంలో ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రతి గపడకు వెళ్ళారు. అక్కడ ఆయనకు అపూర్వ స్వాగతం పలుకుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. తొలిరోజు 30ఇళ్ళకు పార్టీ శ్రేణులతో కలిసి వెళ్ళి ఏడాదిలో ఎన్డిఎ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమపథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఏమైనా సమస్యలున్నాయా అంటూ వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను నమోదు చేసుకొని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించామని 30రోజులపాటు ప్రతి ఇంటికి వెళతామని, బూత్స్థాయి కన్వీనర్లు, కోకన్వీనర్లు, యూనిట్ , క్లస్టర్ స్థాయి కన్వీనర్లు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తారన్నారు. ఏడాదికాలం ఆ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఆ కుటుంబ సభ్యులకు వివరిస్తామన్నారు. ప్రతి ఇంటి డేటాను ఆన్లైన్లో అప్లోడ్ చేసేలా కార్యక్రమ రూపకల్పన చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యదక్షత, అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తునా న్నరన్నారు.న త్వరలోనే అన్నదాత సుఖీభవ , ఉచిత బస్సు హామీలను అమలు చేస్తామన్నారు.



ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేసేందుకు సిఎం కృషి చేస్తున్నారని, భర్తచనిపోయిన మహిళలకు వెంటనే పించన్లు అందిస్తున్నామని, సిమెంట్రోడ్లు, జాతీయ రహదారులు, సైడ్ కాలువలు, ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రజలకు పారదర్శకమైన వేగవంతమైన పాలన అందించడమే లక్ష్యంగా ప్రతి ఇంటికి వెళ్ళి ఆకుటుంబ సభ్యులతో మమేకమవుతున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రంగా : పలువురు నేతలు





**కావలిరూరల్, జులై 2 ప్రభాతవార్త** పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి స్వర్గీయ వంగవీటి మోహన్రంగా అని నీటిపారుదలశాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్శాఖా మంత్రి పొంగూరు నారాయణ, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, వంగవీటి మోహన్రంగా తనయుడు వంగవీటి రాధాకృష్ణలు తెలియచేశారు. కావలి మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులో రైతుబజార్ ఎదురుగా కావలి వంగవీటి మోహన్రంగా విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ వంగవీటి మోహన్రంగా కాంస్య విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, వంగవీటి రాధాకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక అభివృద్ధి సంక్షేమ కార్యాక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఎన్నో పరిశ్రమలు రాష్ట్రంవదిలి పారిపోతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనాయకులు నారా లోకేష్బాబులు పరిశ్రమలను తిరిగి తీసుకువస్తున్నారని తెలిపారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. వెయ్యి రూపాయలు పెన్షన్ను పెంచడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్కు ఐదేళ్ల పడితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన నెలలోనే పెంచి అందచేయడం జరిగిందన్నారు. దేశంలో బెట్టింగ్ రాయుడుకి విగ్రహం పెట్టిన ఘనత ఒక్క వైయస్ జగన్కే దక్కిందన్నారు. రప్పా, రప్పా నరుకుతానంటూ ప్లకార్డులు పెట్టడం తప్పుకాదని జగన్ సమర్ధించుకోవడం చూస్తుంటే ఆయనకు రాజకీయాల్లో, ప్రజాజీవితంలో ఉండే అర్హత లేదు అనిపిస్తుందన్నారు. జగన్ కాన్వాయ్కింద వ్యక్తిపడి గాయపడితే మానవత్వం కూడా చూపకుండా పొదల్లో పడేసి వెళ్లారన్నారు. నారా చంద్రబాబునాయుడు మానవత్వంతో పనిచేస్తుంటే వైయస్ జగన్ నిరంకుశతత్వంతో పనిచేస్తున్నారన్నారు. కావలి నడిబొడ్డులో స్వర్గీయ వంగవీటి మోహన్రంగా కాంస్యవిగ్రహం పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజల మనిషి వంగవీటి మోహన్ రంగా అని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలియచేశారు. రంగా తనయుడు రాధాకృష్ణకు త్వరలో సముచితస్థానం దక్కుతుందన్నారు.



**పురపాలశాఖామంత్రి పొంగూరు నారాయణ మాట్లాడారు...** వైసిపి పాలనలో గాడితప్పిన ఆర్ధిక వ్యవస్థను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గాడిలో పెడుతున్నారన్నారు. చంద్రబాబు దార్శనికతతో ఇప్పుడిప్పుడే రాష్ట్రం కోలుకుంటుందన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో అమరావతి రాజధానిని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి తాగునీరు అందించే లక్ష్యంతో పనిచేసిన అమృత పథకాన్ని వైసిపి ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. వంగవీటి మోహన్రంగా స్వర్గస్తులై 37 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలలో ఆదరణ రోజురోజుకు పెరుగుతుందన్నారు. నెల్లూరు జిల్లాలో తొలి వంగవీటి మోహన్ రంగా విగ్రహావిష్కరణలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

**ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడారు...** నాడు ఎన్నికల ప్రచారంలో ఒక కోటి అరవై లక్షల రూపాయలతో రోడ్లు నిర్మిస్తానని చెప్పడం జరిగిందని, రోడ్లువేసి మాట నిలబెట్టుకున్నానన్నారు. ఈ మాట నిలబెట్టుకోవడం పురపాలకశాఖామంత్రి పొంగూరు నారాయణ సహకారంతో జరిగిందన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు కృషితోనే సోమశిల కాలువ చిట్టచివరి ఆయకట్టువరకు నీరందించామన్నారు. రామ, నారాయణల ఆశీస్సులు ఉంటే మరింత అభివృద్ధి సాధిస్తానని తెలిపారు. స్వర్గీయ వంగవీటి మోహన్రంగా విగ్రహాన్ని కావలిపట్టణంలో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

**వంగవీటి రాధాకృష్ణ మాట్లాడారు...** స్వర్గీయ వంగవీటి మోహన్రంగా ప్రజల మనిషి అనేందుకు నిదర్శనమే దశాబ్దాల తర్వాత కూడా తరగని ఆదరణ ప్రజల్లో చూస్తున్నామన్నారు. ప్రజానాయకులుగా వంగవీటి మోహన్రంగా ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన విగ్రహాన్ని పెట్టడం కాదని, ఆయన ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. విగ్రహ ఆవిష్కరణకు కృషిచేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం నాయకులను రంగా విగ్రహ కమిటీ సభ్యులు దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగా అభిమానులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రిపేర్లకు రూ.1.11 కోట్లు మంజూరు

**ఉదయగిరి, జులై 2, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని ఇరిగేషన్ సబ్ డివిజన్ పరిధిలోని గండిపాలెం జలాశయం పలు చెరువుల రిపేర్లకు రూ1.11 కోట్లు మంజూరైనట్లు డీఈ చంద్రమౌళి తెలిపారు. గండిపాలెం జలాశయం పరిధిలో 14 చెరువుల పనులకు రూ.79 లక్షల రూపాయలు మంజూర య్యాన్నారు. ఉదయగిరి సీతారాంపురం మండలాల్లో 10 చెరువుల మరమ్మత్తులకు రూ.32 లక్షలు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిధులు మంజూరు చేయించారన్నారు. త్వరలో పనులు మొదలు పెడతామని అన్నారు.

## వింజమూరులో సుపరిపాలనలో తొలి అడుగు

**వింజమూరు, జులై 2, ప్రభాతవార్త :** టీడీపీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం సుపరిపాలన తొలి అడుగుపై టీడీపీ నాయకత్వం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు ఉదయగిరి నియోజకవర్గంలోని



ఎనిమిది మండలాలలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండ కన్వీనర్ల ఆధ్వర్యంలో టీడీపీ నాయకుల సహకారంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది కాలంలో తలపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వింజమూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో ఉదయగిఇ టీడీపీ పరిశీలకులు వికాస్ హరికృష్ణ సారథ్యంలో వింజమూరులోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఉచిత గ్యాస్ పంపిణీ, తల్లికి వందనం , తదితర పథకాలపై వివరించారు. ఆడపడుచులు, వృద్దులు, వికలాంగులు, యువత, చంద్రబాబు పాలన బాగుంది. సురేష్ అన్న సేవకుడు అంటూ కొనియాడుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆశీర్వదిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విధి విధానాలతో విసిగిపోయిన ప్రజానీకం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనలో ఆనందంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రజా సేవకుడని, సొంత నిధులతోనే అనేక కార్యక్రమాలు నిర్వహించారని, ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యలను తీరుస్తున్న ప్రజా సేవకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని కొనియాడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, జిల్లా కార్యనిర్వాహఖ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసు నాయుడు, గురజాల గోపి, పాములపాటి మాల్యాద్రి, ఆరికొండ శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, కేఎస్ నాయుడు, ఎం.పవన్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## అనాధ చిన్నారుల మధ్య బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలు

**కావలిరూరల్, జులై 2 ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు కావలి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణంలోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఉన్న అనాధ పిల్లలు, నిరాశ్రయులైన వృద్ధుల మధ్య మాజీ మున్సిపల్ ఛైర్మన్ నగళ్ల శ్రీనివాసకిరణ్ ఆధ్వర్యంలో బీద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమానికి కావలి ఎఎంసి ఛైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా పిల్లలకు, వృద్ధులకు భోజనం వడ్డించి తన ఉదారతను చాటుకున్నారు. అనంతరం దేవరాల సుబ్రహ్మణ్యం, నగళ్ల శ్రీనివాసకిరణ్‌లు మాట్లాడారు. బీద మస్తాన్‌రావు పేద, బడుగు, బలహీనవర్గాలకోసం తన చారిటబుల్‌ట్రస్ట్ ద్వారా అనేక సేవాకార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని కొనియాడారు. కావలి ఎమ్మెల్యేగా పనిచేసినసమయంలో ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను పొందారని గుర్తుచేశారు. ఎంతో మంది పేదలకు, విద్యార్థులకు, నిరాశ్రయులైనవారికి తన స్వంత నిధుల ద్వారా విద్య, వైద్యసేవలు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలు చిన్నారులు, వృద్ధుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అద్యక్షులు షేక్.ఖాదర్‌బాషా, సంయుక్త సేవాసంస్థ అద్యక్షులు గంగపట్నం సురేంద్ర, హ్యాపీసేవాసంస్థ అద్యక్షులు సయ్యద్ ఘనిబాష, శేషుయాదవ్, శ్రీను, చల్లా రవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై అనుమానంతో అత్తమామలను హత్యచేసిన అల్లుడు

**కావలిరూరల్, జులై02 ప్రభాతవార్త :** భార్యపై అనుమానంతో అత్తమామలను హత్యచేసిన సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా దుత్తలూరులో కలకలం సృష్టించింది. జంట హ త్యలకేసును పోలీసులు ఛేదించారు. ఈ దారుణానికి పాల్పడిన అల్లుడు ఏలూరు వెంగయ్యను అరెస్ట్‌చేసినట్లు కావలి డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. కావలి డీఎస్పీ కార్యాల యంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రీధర్ మాట్లాడారు. భార్య



మరొకరితో సంబంధం పెట్టుకుందనే అనుమానంతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు నిందుతుడు విచారణలో ఒప్పుకున్నాడని తెలియచేశారు. దుత్తలూరు మండలం లక్ష్మీపురం గ్రామశివారులోని మిద్దెలబోడు కొండవద్ద ఏలూరు వెంగయ్యను పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గతనెల 29న రాత్రి వెంగయ్య తన భార్య వేరేవారితో చేపలవేటకు వెళ్లిందని అనుమానించి ఆమెతో గొడవకు దిగి దాడిచేయడం జరిగిందన్నారు. ఈ దాడిని అడ్డుకునేందుకు వచ్చిన అత్తమామలు చలంచర్ల కల్లయ్య, చలంచర్ల జయమ్మలను మచ్చు కత్తితో దారుణంగా హత్యచేశారని తెలియచేశారు. హత్యలకు ఉపయోగించిన మచ్చుకత్తితోపాటు నిందుతుడు ధరించిన రక్తపుమరకలు ఉన్న బట్టలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ జంట హత్యల కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని అభినందించడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు ఎస్ఐ పి.ఆదిలక్ష్మి, ఉదయగిరి ఎస్ఐ కె.ఇంద్రసేనారెడ్డిలు పాల్గొన్నారు.

## పశుసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట- ఏడీ చెన్నకేశవులు

**వలేటివారిపాలెం జులై 2, ప్రభాతవార్త :** పశుసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పశుసంవర్ధకశాఖ అసిసె ్టంట్ డైరక్టర్ ఈ .చెన్నకేశవులు అన్నారు. ఇందులోబాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమలు అమలు చేస్తుందన్నారు.బుధవారం మండలంలోని శామీరపాలెంలలో నట్టలనివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సన్నజీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు.స్దానిక వైద్యాధికారి డా॥ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు పలు



సలహాలు,సూచనలు చేశారు.పశుసంక్షేమం నిమిత్తం ప్రతిగ్రామంలో గోకులం షెడ్లు ఏర్పాటుచేస్తుందని గుర్తుచేశారు. అదేవిధంగా పశువుల ఆరోగ్యానికి, పోషణకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇప్పటికే రెండుసార్లు నట్టల నివారణ మందు ఉచితంగా అందించామన్నారు.అదేవిదంగా గొఱ్ఱెలకు,మేకలకు నాలుగు సార్లు డివార్మింగ్ మందు త్రావించడం వలన సత్ఫలితాలొస్తున్నాయన్నారు. ప్రస్తుతం నీలినాలుక వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇందుకోసం ముందుస్తుగా టీకాలు వేయించాలని రైతులుకు చెన్నకేశవులు సూచించారు.డా॥ సుధాకర్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పట్ల ఏ సమస్య ఎదురైనా వెంటనే పోకూరు పశువైద్యశాలను సంప్రదించాలని అన్నారు.వ్యాధి నిర్ధారణ నిమిత్తం రక్తపరీక్షలు చేయుటకు అధునాతన పరికరం వైద్యశాలలో అందుబాటులో ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పశుపోషకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవులూరి రాజా రమేష్, సిబ్బంది డి.చౌడయ్యతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అధ్యక్షులుగా శివప్రసాద్

**లింగసముద్రం, జులై 2, ప్రభాతవార్త :** మండల తెలుగు యువత అధ్యక్షులుగా మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ పరిధిలోని జంపాలవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు జంపాల శివప్రసాద్‌ను నియమించారు. ఈ సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, పార్టీ చేపట్టిన కార్యక్రమాలను నాయకులకు, కార్యకర్తలకు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి అందరితో కలిసి పని చేస్తానన్నారు.



## మరో ఇరవైయేళ్లు కావలికి ఎమ్మెల్యేగా దగుమాటి

## మంత్రులు నారాయణ, రామానాయుడు

**కావలిరూరల్, జులై 2 ప్రభాతవార్త :** ఏడాదిలోనే కావలి అభివృద్ధి చూస్తుంటే మరో ఇరవైయేళ్ల కావలి ఎమ్మెల్యేగా దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఉండడం ఖాయమని రాష్ట్ర మున్సిపల్‌శాఖామాత్యులు పొంగూరు నారాయణ, నీటిపారుదలశాఖామంత్రి నిమ్మల రామానాయుడులు తెలియచేశారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి ఆహ్వానంమేరకు ఆయన నివాసానికి మంత్రులువిచ్చేసిన సందర్భంగా వారిని ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.



కావలి పట్టణంలో ఎమ్మెల్యే దగుమాటి ఆధ్వర్యంలో బుధవారం వివిధ అభివృద్ధిపనులకు, శంకుస్థాపనలకు, పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడులు మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి ప్రజలవద్దనుండి వందమార్కులు వచ్చాయని తెలియచేశారు. రాక్షసపాలనపోయి శ్రీరాముని పాలన రాష్ట్రంలో సాగుతుందని తెలియచేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని మాఫియాకు అడ్డంగా మార్చారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలపై వారు మండిపడ్డారు. తొలిసారి కావలి ఎమ్మెల్యేగా దగుమాటి నిరంతరం అందరివద్దకు వచ్చి కావలి అభివృద్ధికోసం పాటుపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 13వ వార్డు పుల్లారెడ్డినగర్‌లో 20 లక్షల రూపాయలతో పార్కు ఆధునీకరణపనులను, వెంగళరావునగర్‌లో 40 లక్షల రూపాయలతో షాదీమంజిల్ మరమ్మతులు, కొత్త మసీదు నుండి ఇందిరమ్మ కాలనీవరకు కోటి అరవై లక్షల రూపాయల నుడా నిధులతో నిర్మించిన సిసిరోడ్లను ప్రారంభించడం జరిగింది. ఐ లవ్ కావలి ఐకాన్ సెంటర్ వద్ద మంత్రులతో ఎమ్మెల్యే దగుమాటి సెల్ఫీ దిగారు. అక్కడ ఏర్పాటుచేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించడం జరిగింది. అనంతరం కావలి రైతుబజార్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు కార్డులు ఇవ్వాలి

**లింగసముద్రం, జులై 2, ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం మండలంలో గ్రామ రెవెన్యూ అదికారులకు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు పంట సాగు దారుని హక్కు ధృవీకరణ పత్రంపై అవగాహన సమావేశ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న తహశీల్దార్ సీతా మహాలక్ష్మీ మాట్లాబుతూ మన మండలానికి ఇచ్చినటువంటి పంట సాగుదారుని హక్కు దృవీకరణ పత్రం వీలు అయినంత త్వరగా పూర్తి చేయాలని, కౌలు రైతు తప్పనిసరిగా సీసీఆర్సీ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదే విదంగా మండల వ్యవసాయాధికారి బిరుదల రవికుమార్ మాట్లాడుతూ ఎరువ అయితే సెంటు భూమి వారి పేరు మీద కూడా లేకుండా ఉన్న వారు భూమి ఉన్న రైతుల దగ్గర ఆత్మాలికంగా భూమి తీసుకుని పంట సాగు సాగు చేయుచున్న సాగుదారునికి ప్రభుత్వం, వ్యవసాయ శాఖ నుండి లబించే సువర్ణావకాశం పంట సాగుదారుని హక్కు దృవీకరణ పత్రం పంట సాగు చేసే నిజమైన రైతుకి హక్కు కల్పించాలని అన్న ఉద్దేశంతో సాగుదరాఉని హక్కు దృవీకరణ పత్రం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. దీని ద్వారా కౌలు రైతు ప్రభుత్వం నుండి లభించే పంట నష్ట పరిహారం, పంట భీమా, అన్నదాత సుకీభవ, పథకం, కొనుగోలు కేంద్రాల ద్వారా పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మన మండలానికి పంట సాగుదారుని హక్కు దృవీకరణ పత్రాల టార్గెట్ ఈ సంవత్సరానికి 1145 ఇవ్వడం జరిగింది. మీరు ఇరువురు సమన్వయంతో కౌలు రైతులు అందరూ కార్డులు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఎవరైతే భూమి లేని కౌలు రైతులు భూ యజమానితో అగ్రిమెంట్ చేసుకుని మీమీ రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను సంప్రదించి గ్రామ రెవెన్యూ అదికారి ద్వారా కార్డు పొందాలని చెప్పారు. కౌలు రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ప్రారంభం



**లింగసముద్రం, జులై 2, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలో ప్రారంభించారు. బుధవారం మండలంలోని పెంట్రాలపల్లి, లింగసముద్రం, ఎర్రారెడ్డిపాలెం, విశ్వనాథపురం గ్రామాలలో కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు పూరిమిట్ల గురునాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా దీపం పథకం యువతకు ఉద్యోగాలు, డీఎస్సీ నోటిఫికేషన్ గురించి వివరిస్తూ ఇంటింటికి తిరిగారు. కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు గురునాథం మాట్లాడుతూ ఉత్సాహపూరితంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను వివరించి స్థానిక సమస్యలను తెలుసుకోవడం జరిగిందని చెప్పారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, కిలారి కొండయ్య, ముత్తులూరి సుధాకర్, అడపా రంగయ్య, పూరిమిట్ల బాలకోటయ్య, నీలం బ్రహ్మారెడ్డి, గాలంకి ప్రసాద్, ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

## దొరువు కాస్త డంపింగ్ యార్డు అయిందా..?

**తోటపల్లిగూడూరు, జులై 2, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని తోటపల్లి గూడూరు నడిబొడ్డులో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గత 60, 70 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో దొరువు ఉండేది. ఇప్పుడు కొంత మంది అధికారులు, పాలకులు ఆ గురువులు కాస్త గూర్చి డంపింగ్ యార్డుగా మార్చుకోవడం తోటపల్లి గూడూరు ప్రజలలో పెద్ద చర్చ నడ ఎస్తుంది. వివరాల్లోకి వెళ్తే.. తోటపల్లి గూడూరు సెంటర్లో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 60, 70 సంవత్సరాల క్రితం నుంచి ఒక దొరువు ఉండేది. అయితే ఆ దొరువు ఏర్పడిన నాటి నుంచి అందులోని నీళ్లను గ్రామంలో దేవుడు



మాన్యం పొలాలకు వాడుకుంటూ ఉండేవారు. గతంలో పంచాయతీ ద్వారా చేపల వేలం పాటలు కూడా పెట్టేవారు, ఆ డబ్బులు పంచాయతీకి వాడేవారు. అలాగే అందులోని నీళ్లను చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చే బర్రెలు ఆ నీళ్లను తాగుతూ అక్కడే సేదతీరేవి, అయితే కాలక్రమేనా ఆ దొరువులో ఇసుకపాలెం పంచాయతీలోని చెత్త మొత్తం పంచాయతీలోని చెత్త మొత్తం ఆ దొరువులో వేస్తున్నారు. అయితే ఇది పాలకు నిర్లక్ష్యమా అధికారుల నిర్లక్ష్యమా అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆ చెత్త అక్కడ వేయడం వల్ల చుట్టు పక్కల ఉన్న చికెన్ వ్యర్థాలు ఇళ్లలో నుంచి వచ్చే వేస్ట్ కూడా అక్కడకు తీసుకొచ్చి పోస్తు ఉండటంతో ఆ చుట్టు పక్కల ప్రాంతం అంతా దుర్గంధమైన వాసన వెదజల్లుతూ ఉంది. అది కాగా చికెన్ వ్యర్థాలు చాపల వేస్ట్ వ్యర్థాలు అన్ని అందులోనే పోస్తుండటంతో అక్కడకు కుక్కలు చేరుకుని దారిలో ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని ఆటకాయిస్తూ వాహనాలు వెంబడించడంతో కొంత మంది కిందపడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. ఎక్కడో ఊరు బయట వేయాల్సిన చెత్తన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఆ దొరువులో వేయడం వలన తీవ్ర అసౌకర్యం జరుగుతుందని, దీనిని నివారించకపోతే రాబోయే రోజులలో ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వెంటనే ఇప్పుడు డంపింగ్ చేస్తున్న చెత్తను అక్కడి నుంచి తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆ ప్రాంతమంతా పంచాయతీ స్థలం కావడంతో ఆక్రమించుకునే పరిస్థితి వస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిత్యం చెత్త తీసుకొచ్చి అక్కడ పోస్తూ అక్కడే తగలబెట్టడంతో ఆ పొగ చుట్టు పక్కల ఇళ్లల్లోకి అలాగే రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులకు పాదచారులకు దుర్గంధమైన వాసన వస్తూ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఏదీ ఏమైనా పంచాయతీ అధికారులు అక్కడ నుంచి డంపింగ్ యార్డు తరలించి ఊరు బయట ఎక్కడైనా వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ముఖ్యంగా ఆ చెత్త తగలబెట్టడం వల్ల వచ్చే పొగతో చిన్న పిల్లలు శ్వాస కోస వ్యాధులతో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉత్పన్నమవుతుందని అలా జరగకుండా ఉండాలంటే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని పంచాయతీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## బిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో భోజనాలు పళ్ళు సీట్లు పంపిణీ

**బిట్రగుంట జులై 2 ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పుట్టినరోజు సందర్భంగా మంగమూరు ఆదరణ కేంద్రంలో బిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో భోజనాలు పళ్ళు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దూరుపాడు మాజీ సర్పంచ్ బాలకృష్ణ,కాపు నాయకులు నువ్వు శెట్టి జనీష్, బోయపాటి సుధాకర్ దేవరల తిరుపతి, బిఎంఆర్ అభిమానులు కడనూతల శివకుమార్ రావినూతల రాము డబ్బేరు శ్రీధర్ రావు అబ్దుల్ రహీమ్ గునిమిమి ప్రసన్న కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎంఆర్ యువసేన సమీఉల్లా మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి బిఎంఆర్ ట్రస్ట్ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, చారిటబుల్ ట్రస్టు తరఫున ఐ క్యాంపు పెట్టి ఎన్నో వేల కుటుంబాల్లో కంటికి వెలుగు ఇచ్చిన బీదా మస్తాన్ రావు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## రీసర్వేపైన గ్రామసభ



**బిట్రగుంట జులై 2 ప్రభాతవార్త:** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో బుధవారం రీసర్వే పైన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ లో తహసీల్దార్ ఎస్. శ్రీనివాసులరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భరత్ కుమార్, సర్వేయర్ లు పాల్గొన్నారు. ఈ గ్రామసభ లో రైతులు తమ సమస్యలు అధికారులు దృష్టికి తీసుకు వచ్చారు.వాటిని పరిశీలనచేసి చర్యలు తీసుకొ ంటామన్నారు.

## గండిపాలెంలో కలప వేలం



**ఉదయగిరి, జులై 2, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం జలాశయం దిగువ పరివాహక గ్రామాల్లో చిల్లచెట్లు నరికివేతకు వేలం నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జ్ ఇరిగేషన్ డీఈఈ చంద్రమౌళి తెలిపారు. బుధవారం జరిగిన వేలం పాటలో దేకూరుపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు రూ.90,600 దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. దీంతో వేలం ఖరారు చేస్తూ నిర్దేశించిన గడువులోగా కలపను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాట పాడే దారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మలేరియా మాసోత్సవాలపై అవగాహన

**ఉదయగిరి, జులై 2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పీసీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం జాతీయ మలేరియా మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఉదయగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ గాజుల నౌషాద్‌బాబు మాట్లాడుతూ ఇంటి పరిసరాల ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. రాత్రి వేళలో ఆరు బయట నిద్రించే సమయంలో దోమ తెరలు వినియోగించాలన్నారు. ఎక్కడైనా నీరు నిల్వ ఉన్న చోట దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని పరిశుభ్రం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త బీబీన్ ఆశాలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఎరువుల యాజమాన్యంపై సూచనలు




**ఉదయగిరి, జులై 2, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని బండగానిపల్లి సచివాలయం నందు, జి.చెరువుపల్లె సచివాలయం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు ఎరువుల యాజమాన్యంపై బుధవారం రైతులకు అవగాహన కలిగి ఉండాలని ఉదయగిరి వ్యవసాయాధికారి విజయ్ భాస్కర్ తెలిపారు. మండలంలోని బండగానిపల్లి, జి.చెరువుపల్లి సచివాలయాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం కలుపు నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. అలాగే అధిక దిగుబడులను సాధించేందుకు రైతులకు సూచనలు చేశారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని తెలిపారు.

## ఉదయగిరిలో భారీ వర్షం

**ఉదయగిరి, జులై 2, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల వ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి వాతావరణం ఆహ్లాదకరంగా ఆకాశం మేఘమై ఉంది. అనంతరం వాతావరణంలో ఒక్క సారిగా మార్పులు చోటు చేసుకుని ఒక్క సారిగా వర్షం కురిసింది. కుర్రపల్లి నేలటూరు గన్నేపల్లి ఉదయగిరి గండిపాలెంతో పాటు పరిసర ప్రాంతాలలో వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో రైతులు ప్రయాణికులు వాహనదారులు ఇబ్బంది పడ్డారు.



## బోధనాసామాగ్రి పంపిణీ



**వలేటివారిపాలెం జులై 2, ప్రభాతవార్త :** మండలంలోని నలదలపూరు మోడల్ ప్రైమరీ స్కూలు విద్యార్ధులకు బుధవారం బోధనా సామాగ్రిని పంపిణీ చేశారు.ఇందుకోసం అమ్మవెల్ఫేర్ సొసైటీ ఛైర్మన్ బి వి రమణ తన అమ్మగారి వర్ధంతి సందర ్భంగా సుమారు రూ.5వేలు విలువైన నోట్‌పుస్తకాలు పెన్సిళ్లు,పెన్నులు,పలకలు తదితర బోధానా సామాగ్రిని అందచేసినట్లు ఉపాధ్యాయులు చలంచర్ల రమణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి వి రమణ, జేజి నారాయణ,కల్పన,రాధతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివిధ స్వచ్ఛంద సేవాసంస్థల గౌరవ అద్యక్షులుగా ఖాదర్‌బాష

**కావలిరూరల్, జులై02 ప్రభాతవార్త :** విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి షేక్.ఖాదర్‌బాషాను కావలి పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సేవాస ంస్థల నిర్వాహకులు సమావేశమై ఆయనను స్వచ్ఛంద సేవాసంస్థల గౌరవ అద్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా



వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటి అద్యక్షులు మొగల్ సలీంబేగ్, మీకోసం సేవాసంస్థ అద్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర, హ్యాపీ సేవాసంస్థ అద్యక్షులు సయ్యద్ ఘనిబాష, రత్నమ్మ ఫౌండేషన్ అద్యక్షులు ఎంవియన్ ప్రసాదరావు, జాగో సేవాసంస్థ అద్యక్షులు షేక్.జమీర్, ఆపద్బాంధవ సేవాట్రస్ట్ అద్యక్షులు దామా మధుసూధన్‌రావు, సాయి చారిటబుల్‌ట్రస్ట్ అద్యక్షురాలు పొన్నగంటి మాధవి, ఎపిజె సంస్థ బాధ్యులు రఫిఅహ్మద్, టైమ్ టు హెల్ప్ బాధ్యులు ఎన్.రమేష్, లోక్‌సత్తా, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, దివ్యాంగుల నేస్తం అద్యక్షులు టిసి.మాల్యాద్రి, విజయభారత్ చారిటబుల్‌ట్రస్ట్ అద్యక్షులు కిరణ్‌కుమార్, విశ్రాంత లైబ్రేరియన్ ప్రభాకర్, సామాజిక కార్యకర్తలు శారద, పిఎంపి నాగరాజు, తదితరులు పాల్గొని సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా షేక్.ఖాదర్‌బాష మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలు నామీద గౌరవంతో వివిధ స్వచ్ఛంద సంస్థలకు గౌరవ అద్యక్షులుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. నా బాధ్యతలను అంకితభావం, నిజాయితీలతో నిర్వహిస్తానని తెలియచేశారు. పేరుపేరునా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆదరణ కేంద్రంలో బిఎంఆర్ జన్మదిన వేడుకలు



**బిట్రగుంట జూలై 2 ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు టిడిపి నేత డాక్టర్. బీద మస్తాన్ రావు జన్మదిన వేడుకలు ముంగమూరు ఆదరణ కేంద్రంలో బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి మాజీ ఏఎంసి చైర్మన్ దేవరాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిధిగా హాజరై ఆనాధల మధ్య కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఆర్ అభిమాని శేషాద్రియాదవ్ తదితరులు హాజరై ఇటువంటి జన్మదినోత్స వాలు బిఎంఆర్ ఎన్నో నిర్వహించుకొని ఉన్నతపదవులు భవిష్యత్తులో అలంకరించాలని ఆకాక్షించారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి

**బిట్రగుంట జులై 2 ప్రభాతవార్త:** ఈ నెల 5 వ తేది న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోకఅదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని, అప్పిల్ లేని, అంతిమ తీర్పులను లోక్ అదాలత్ లో ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో జులై 5న శనివారం కావలి లో జరుగు మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్ లో నిరుపేదలకు, ఎస్సి, ఎస్టి లకు ఉచిత న్యాయ సహాయము న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ఈ మెగా జాతీయ లోక్ ఆధాలత్ లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలిపినారు.

## బోగోలులో సిఎస్డిటి తనిఖీలు



**బిట్రగుంట జులై 2 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో కావలి సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ ఎం. విజయమ్మ బుధవారం పలురేషన్ దుకాణాలు తనిఖీ చేశారు. షాప్లు సమయపాలన పాటిస్తున్నారా? సరుకులు సక్రమంగా పంపిణి చేస్తున్నారా? వినియోగదారుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. డీలర్లకు పంపిణికి సంబందించి పలు ఆదేశాలు ఇచ్చారు. వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం నిర్దేశించిన సమయం లో డోర్ టూ డోర్ డెలివరి అందించాలని సూచించారు.

## బ్రహ్మారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలిరూరల్, జులై02 ప్రభాతవార్త :** కావలి పట్టణం 4వ వార్డు వైసిపి సీనియర్ నాయకులు యారం బ్రహ్మారెడ్డి ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ వైయస్ఆర్కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి వారి స్వగృహమునకు బుధవారం వెళ్లారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసాను భూతిని తెలియచేరారు. బ్రహ్మారెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 2, ప్రభాతవార్త :** మహిళలు, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని, అందుకే వారికి రాజ్యాంగపరంగా 33శాతం నుంచి 50శాతానికి రిజర్వేషన్లను పెంచడం జరిగిందని, నెల్లూరు రూరల్ మండల ఎంపీడీఓ వి.శైలేంద్రకుమార్ అన్నారు. స్థానిక స్వపరిపాలనలో మహిళా సాధికారిత– గ్రామీణాభివృద్ధి దిశగా మార్పుపై నెల్లూరు డివిజన్లో గల హిళా సర్పంచ్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నెల్లూరు రూరల్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సమాజంలో మహిళలు ఇంటికే పరిమితం కాకుండా ప్రభుత్వ పాలనలోనూ భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు, పనిచేస్తున్నాయని చెప్పారు. గ్రామీణ స్థాయిలో గ్రామ సర్పంచ్ పదవి ఎంతో కీలకమైందని, ఆ స్థాయిలో ఉన్న మీరంతా ఈ శిక్షణ ద్వారా చైతన్యవంతమైన గ్రామాభివృద్ధితో పాటు, నాయకత్వ పరంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా డీపీఆర్సీ నుండి బ్రహ్మయ్య, సుల్తాన్ అజీజ్, శ్రీవిద్య, జిలాని బేగ్, డీటీఎం శివ తదితరులు మహిళా సర్పంచ్లను చైతన్యం చేశారు.

## హెల్త్ క్లీనిక్ సెంటర్లో దొంగతనం



**వింజమూరు, జులై 2 ,ప్రభాతవార్త :** వింజమూరు మండల కేంద్రం సచివాలయం-5 పరిధిలోని హెల్త్ క్లీనిక్ సెంటర్లో దొంగతనం జరిగినట్లు ఎంఎల్హెచ్పీ విజయలక్ష్మీ తెలియజేశారు. స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఏఎస్పై జయరాజ్ సచివాలయ ప్రాంతానికి చేరుకుని పరిసరాలను పరిశీలించగా కంప్యూటర్, టేబుల్, కుర్చీలు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. పలుమార్లు ఈ సచివాలయం తలుపులు పగలగొట్టడం, కిటికి అద్దాలు పగలగొట్టడం వంటివి జరగాయని విజయలక్ష్మీ తెలియజేశారు. మందుబాబులు ఇక్కడ మందు సేవించి ఖాళీ సీసాలను ఇక్కడే పగలగొట్టడం పరిసరాలను అపరిశుభ్రంగా చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ కూటీ చేయాలంటేనే భయం భయంగా ఉంటుందని, విధులకు హాజరయ్యేందుకు కేంద్రానికి వచ్చే సమయం వరకు కూడా ఆకతాయి ఇక్కడ ఉండి అల్లరి చేస్తూ ఉంటారని భయంతో ఇప్పటి వరకు ఎవరికి చెప్పుకోలేదన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరారు.

## సాధారణ సర్వసభ్య సమావేశం




**అల్లూరు,జులై 2 ప్రభాతవార్త:** అల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ దర్శి గుంట శశిరేఖ అధ్యక్షతన నిర్వహించారు. వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించడం జరిగింది పారిశుద్ధం తాగునీరుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించే విధంగా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య పెరుగుతుందని విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు శానిటేషన్ పట్ల పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని సిబ్బందికి తెలిపారు. ఎంపీడీవో రజనీకాంత్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అదేవిధంగా సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ. గుమ్మడి సురేంద్ర. ఎంపీటీసీలు. జడ్పీటీసీలు. సర్పంచులు. మండల అధికారులు. కార్యాలయ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు. ఎమ్జీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హోమియోపతి మందులతో అనేక రోగాలు నయం



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** పురాతన వైద్యం అయిన హోమియోలో అనేక రకాల రోగాలను నయం చేసే మందులు ఉన్నాయని, వీటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఇనమడుగు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని రామకృష్ణ ఆశ్రమంలో బుధవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతంవ ఆతావరణంలో మార్పు కారణంగా పలు రోగాలు వచ్చే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కువగా ఈ శిబిరంలో బీపీ, కీళ్ల నొప్పులు, జీర్ణ కోశ వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడంజ జరిగిందన్నారు. ఇటువంటి రోగాలకు హోమియోలో మంచి మందులు ఉన్నాయని, వీటిని వారు క్రమం తప్పకుండా వాడుకుని తమ రోగాలను నయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎంఎన్వో రామకృష్ణ, ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## నేడు సైదాపురంలో ఎమ్మెల్యే పర్యటన

**సైదాపురం, జులై 2, ప్రభాతవార్త :** సైదాపురం మండలంలోని దేవరవేమూరు పంచాయతీలోని కట్టుబడిపల్లి గ్రామంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గురువారం పర్యటిస్తారని ఎంపీడీఓ రవీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని ఎంపీడీఓ అన్నారు.

## ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**వింజమూరు, జులై 2, ప్రభాతవార్త :** వింజమూరు మండల ఏపీటీఎఫ్ శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ఆ సంఘ బాధ్యులుగా నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిలర్ పేరం మల్లిఖార్జున్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులను ఏకం చేయడం ప్రస్తుతం విద్య యొక్క కార్పొరేటీకరణ, మానిటైజేషన్కు వ్యతిరేకంగా ఉపాధ్యాయులను సమీకరించడానికి, ప్రజలతో కలిసి ప్రభుత్వ విద్యను రక్షించడానికి కృషి చేస్తుందన్నారు. పాఠశాల విద్యను బలోపేతం చేయాలని తమ ఏపీటీఎఫ్ పని చేస్తుందని తెలిపారు. ఉద్యోగ సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.శ్రీనివాసులు, శ్రీహరి, మాలకొండయ్య, మోహన్రెడ్డి, ధర్మపురి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఓలకు ఈనెల 5న శిక్షణా కార్యక్రమం



**వింజమూరు, జులై 2, ప్రభాతవార్త :** ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సూచనల మేరకు ఈనెల5వ తేదీన ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మండలంలోని అందరు బీఎల్ఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వహింపబడుతుందని తహశీల్దార్ ఎస్ఎం హమీద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందలి సమావేశ హాలులో జరుగుతుందని ఆయన తెలిపారు. కావున అందరూ బీఎల్ఓలు హాజరు కావాలని ఆయన తెలియజేశారు. ఎవరైనా గైర్హాజరైనట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

## ప్రతాప్కుమార్రెడ్డికి ఘనస్వాగతం పలికిన ఆర్యస్ఆర్ స్కూల్ విద్యార్థులు



**కావలిరూరల్, జులై02 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం గౌరవరం సమీపంలోని ఆర్యస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్నందు బుధవారం జరిగిన ఇన్వెశ్చర్ కేరమనీ కార్యక్రమానికి ఆర్యస్ఆర్ ఇంటర్నే షనల్ స్కూల్ ఛైర్మన్ కావలి వైయస్ఆర్సిపి ఇన్చార్జి, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్రెడ్డికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. అనంతరం జ్యోగిప్రజ్వలన చేసి కార్యక్ర ˜మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి పాఠశాలలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలిరూరల్, జులై02 ప్రభాతవార్త :** కావలి వెంగళరావునగర్లోని పవర్ సబ్స్టేషన్ నందు ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత విద్యుత్పంపిణి సంస్థ ఏర్పాటుచేసిన నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించి ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించడం జరిగింది. అనంతరం పలువురు ఎమ్మెల్యే దగుమాటిని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్బాబు, టిడిపి నాయకులు తటవర్తి వాసు, కండ్లగుంట మధుబాబునాయుడు, వేగూరి చంద్రశేఖర్, గంగినేని వెంకటేశ్వర్లునాయుడు, సురే మదన్మోహన్రెడ్డి, తిరివీధి ప్రసాద్, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, విద్యుత్శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిదిలో బండలాగుడు పోటీలు.



**కలిగిరి, జులై02, ప్రభాతవార్త;** కలిగిరిలో వెలసిన కలిగిరి గ్రామ దేవత శ్రీ కలిగిరమ్మ తల్లి తిరుణాళ్ళ కనుల విందుగా జరుగుతున్నాయి. తిరుణాళ్ళనాల్గవ రోజైన బుదవారం అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులు బండలాగుడు ఎడ్ల పందాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి మొత్తం 9 కాడెలు ఎద్దులు పోటీలలో పాల్గొనగా9 కాడెల ఎద్దులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఇందులో మొదటి బహుమతి రు.20116లుకాగా ఈ మబహుమతిని నెల్లూరు జిల్లా , అల్లూరు మండలం, తూర్పు గోగులపల్లి కిచెందిన పల్లిబోయిన క్రిష్ణతేజ గెలుసుకున్నారు. అదేవిదంగా రెండవ, మూడవ బహుమతులు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ ,పొట్టేపాళెంకు చెందిన లెనిన్ ఎంటర్ ప్రైజస్ వారు గెలుసుకున్నారు. వీరికి రు,15116 లు,రు. 12116లుకమిటీ వారు అందజేయడం జరిగింది .నాల్గవ బహుమతి కలిగిరి మండలం వీర్నకల్లుకు చెందిన రొడ్డామస్తాన్ గెలుసుకోవడం జరిగింది. వీరికి కమిటీవారు. రు10వేలు అందజేయడం జరిగింది. ఇలా అన్నివిభాగాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు కమిటీ అందజేయడం జరిగింది. అదేవి దంగా అమ్మవారి సన్నిదిలో అన్నదాన కార్యక్రమం , రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అనం తరం గ్రామ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా బుల్లి ఆవులు, వీరతాళ్లు అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా నిర్వహించారు.

## నెర్నూరులో పొలం పిలుస్తోంది



**చేజర్ల, జులై 2, ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో నాగుల వెల్లటూరు, నేర్నూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి పి.హిమ బిందు పాల్గొని అనంతరం మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం కలుపు నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. అదే విధంగా కౌలు రైతులు సాగు చేసుకుంటున్న పంటలకు తప్పనిసరిగా సీసీఆర్సీ కార్డులు నమోదు చేసుకోవాలని కోరారు. వరి పంటలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలలో విద్యార్థి మృతి

**నెల్లూరు క్రైం, జులై 2, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ పరిధిలోని ధనలక్ష్మిపురం నందు గల ఒక ప్రైవేటు కాలేజీ హాస్టల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానిక వేదయపాలెం రామచంద్ర నగర్కు చెందిన నాటకం సాయి రేవంత్, (18) సీనియర్ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. బుధవారం ధనలక్ష్మిపురం నందు ఉన్న కాలేజీ హాస్టల్ బాత్రూమ్లో ఉరివేసుకుని చనిపోయినట్లు అక్కడ గల యాజమాన్యం గమనించి అతని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి, బాలుడిని నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. తన కుమారుని మరణం పై అనుమానం వ్యక్తం చేస్తూ, మృతుని తండ్రి నాటకం సాయిరాం ఇచ్చిన పిర్యాదు మేరకు నెల్లూరు రూరల్ పోలీస్ సీఐ వేణు కేసుని నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు నుండి జారిపడి ఒకరు మృతి



**మనుబోలు జులై 2 ప్రభాతవార్త :** గూడూరు మనుబోలు రైల్వే స్టేషన్ మధ్య రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి బుధవారం దుర్మరణం చెందాడు. చెన్నై నుండి విజయవాడ వెళుతున్న రైల్వే లైన్పై చోటు చేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తి వయస్సు ( 45) సంవత్సరాలు ఉంటుంది. మృతుడు బ్లూకలర్ పుల్ హ్యాండ్స్ షర్ట్, బూడిద రంగు షర్ట్ ధరించి ఉన్నాడు, రైల్వే ఎస్ఐ హరి చందన కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టరం నిమిత్తం నెల్లూరు జనరల్ హాస్పటల్కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కృష్ణాపట్నం హైస్కూల్లో ఉపాధ్యాయులకు సన్మానం



**ముత్తుకూరు, జులై 2, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలంలోని కృష్ణాపట్నం హైస్కూల్లో బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులకు, నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు, అక్కడే పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హరహరరాదుల సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాగాల శివకృష్ణ, గ్రామస్తులు మామిడాల శ్రీనివాసులు, దరణికొండ సురేష్, ధరణికొండ రాజేషులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా హరహరరాదుల సేవా సమితి చైర్మన్ వావిల వెంకట రమణయ్య మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఇక్కడ చదివిన విద్యార్థులు హై స్కూల్కు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. చదువులో విద్యార్థులు పోటీతత్వాన్ని

## కౌలు రైతు కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలి



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** పంట పొలాలను కౌలుకు తీసుకుని సాగు చేసే కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్సీ కార్డులను చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి టి. రజని అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం కోవూరు మండలం వేగూరు, లేగుంటపాడు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు ప్రతి రైతు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం పద్ధతులను తప్పక పాటించడమే కాకుండా వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాషిణి, శ్వేతలేఖ, రైతులు ఉన్నారు.

**CHANGE OF NAME**

నేను, అనిత కుమారి భర్త గుడిపాటి శ్రీనివాస పవన్ కుమార్, నెల్లూరు రూరల్, ధనలక్ష్మీపురం, చైతన్య పాఠశాల సమీపంలోని ఇంటి నెంబర్ 46, పిన్ కోడ్: 524002 నివసిస్తున్నాను. నా పేరు ఇకపైన అనిత కుమారి నుండి అనిత కుమారి గుడిపాటి గా మార్చుకుంటున్నాను. దీనికి సంబంధించిన న్యాయ ప్రక్రియను పూర్తి చేసి వున్నాను.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి




**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** గ్రామాల్లో పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమలు ఉత్పత్తి పెరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై కూడా ప్రజలు అవగాహన చేసుకోవాలని సబ్ యూనిట్ ఆఫీసర్ నాగరాజు అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పడుగుపాడు పంచాయతీ కాటంరెడ్డి రామచంద్రారెడ్డి నగర్లో బుధవారం డెంగ్యూ వ్యతిరేక మాసోత్స వాల్లో భాగంగా అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అవసరమైన వారు దోమ తెరను తప్పనిసరిగా వాడుకోవాలన్నారు. అనంతరం రామచంద్రారెడ్డి నగర్ పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పీ స్వాతి , ఏఎన్ఎం భూదేవమ్మ, హెచ్ఎస్ సురేష్, ఆశాలు ఉన్నారు.

## నట్టల నివారణకు రైతులు సహకరించాలి




**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించి మేకలు, గొర్రెలు గల రైతులు పశు సహాయకులను సంప్రదించి తప్పనిసరిగా వాటికి డీవార్మింగ్ చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్లో ఉన్న కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ కోవూరు మండలానికి సంబంధించి మొత్తం మేకలు, గొర్రెలకు 4600కు ఈ డీవార్మింగ్ చేయాలనే లక్ష్యంగా నిర్ణయించగా.. ఇప్పటివరకు మేకలు 1339, గొర్రెలు 2489కి ఈ డీవార్మింగ్ చయడం జరిగిందన్నారు. అదేవిధంగా విడవలూరు మండలానికి సంబంధించి మొత్తం 7900కు డీవార్మింగ్ చేయాల్సి ఉండగా,.. ఇప్పటివరకు 5553 గొర్రెలకు, 2126 మేకలకు ప్రస్తుతానికి డీవార్మింగ్ చేయడం జరిగిందన్నారు. మొత్తం ఈ మండలంలో 7900కు డీవార్మింగ్ చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మేకలు, గొర్రెలకు ఈ డీవార్మింగ్ ప్రక్రియ జులై 10వ తేది వరకు కొనసాగుతుందని, ఈ లోగా రైతులు మిగిలిన జీవాలకు ఈ నట్టల నివారణ మందును తాగించాలన్నారు. ఇప్పటివరకు 12500 డోసులను మేకలకు, గొర్రెలకు ఇవ్వడం జరిగిందన్నారు.

## మీ సేవ శీనయ్య అకాల మృతి



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** కోవూరులోని సత్రం వీధిలో గత సంవత్సరాలుగా మీ సేవ నడుపుకుంటూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ మీ సేవ శీనయ్యగా పేరు పడిన శ్రీనివాసులు బుధవారం మృతిచెందారు. ఈ ప్రాంతంలో మీ సేవ నడుపుతూ ఇటు అధికారుల్లోనూ, అటు ప్రజల్లోనూ శీనయ్య మంచి పేరు తెచ్చుకున్నారు. అటువంటి వ్యక్తి ఆకస్మికంగా మరణించడం పట్ల మీ సేవ సిబ్బంది జీర్ణించుకోలేకున్నారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా




**వింజమూరు, జులై 2, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ ఐ.మోహన్రెడ్డి అధ్యక్షతన జరగాల్సి న మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ఎంపీపీ ఐ.మోహన్రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సమావేశానికి అధికారులు హాజరుకాగా ఒకే ఒక్క ఎంపీటీసీ పల్లాల కొండారెడ్డి హాజరు కావడంతో ఎంపీడీఓ పల్లాల కొండారెడ్డిని సమావేశ అధ్యక్షునిగా సమావేశంను ప్రారంభించారు. మండల శాఖ అధికారులతో శాఖాపరమైన అంశాలను చర్చించారు. జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ ఎన్.సుజనా హాజరైనప్పటికి ఎంపీటీసీలందరూ గైర్హాజరు కావడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ప్రకటించారు. అయితే ఎంపీపీకి పలువురు ఎంపీటీసీలకు నెలకొన్న అభిప్రాయ బేధాలతో మూడు నెలలకు ఒక సారి జరగాల్సి న సర్వసభ్య సమావేశాలు అనేక దఫాలు వాయిదా పడుతున్నాయి. ఒక్కొక్కసారి ఎంపీటీసీలు మరో సారి ఎంపీపీ గైర్హాజరు కావడంతో కోరం లేకపోవడం వల్ల వాయిదాలు పడుతూవస్తున్నాయి. ఇప్పటికే మండల అభివృద్ధికి మంజూరైన నిధులు ఉండగా ఏకాభిప్రాయం లేకపోవడంతో నిధుల వినియోగం చేసుకోవడానికి వీలు లేకుండా పోతుందని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు సమావేశానికి హాజరై అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని పలువురు భావిస్తున్నారు.

## గ్రామాల్లో చెత్తను తొలగించండి - ఎంపిడిఓ ఐజాక్ప్రవీణ్



**అనంతసాగరం, జులై2, ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలోని అన్ని పంచాయతీల్లో పేరుకు పోయి ఉన్న చెత్తను తొలగించాలని మండల అభివృద్ధి అధికారి పి.ఐజాక్ప్రవీణ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలో దీర్ఘకాలిక ంగాపేరుకుపోయి ఉన్న చెత్తను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో అన్ని పంచాయతీ గ్రామాల్లోని పంచాయతీ అధికారులు పేరుకుపోయి ఉన్న చెత్తను తొలగించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఉప మండల పరిషత్ అధికారి, పరిపాలనా అధికారి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మస్తానమ్మ కుమార్తెకు విద్యావసరానికై 50వేలు విరాళం



**ఆత్మకూరు, జులై 2, ప్ర భాతవార్త:** పి-4 స్కీమ్, బంగారు కుటుంబం మార్గదర్శి డోనర్ కటారి రమణయ్య మాజీ ఎంపిపి పాగల మస్తానమ్మ కుమార్తెకు విద్యా వసరాల కొరకు ఆమె చదువు కునేం దుకు 50వేల రూపాయలను రాష్ట్ర దేవాదాయ -ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి బి.పావని , అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాఖాంబరి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త** : కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో ఆషాడ మాస పర్వదినం బుధవారం సందర్భంగా అమ్మవారికి ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు శాఖాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.









## అభివృద్ధి పథకాలపై గడపగడపకు ప్రచారం : ఎమ్మెల్యే



**విడవలూరు, జూలై 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్య మంత్రి సుపరిపాలన రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలను అమలు చేయడం జరుగు తుందని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. విడవలూరు మండలం రామచంద్రాపురం పంచాయతీ, రామతీర్థం గ్రామాల్లో సుపరిపాలన గురించి ఎమ్మెల్యే రాకతో అడుగడుగునా గ్రామ నాయకులు పెద్ద ఎత్తున మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాతూరు గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడం జరుగుతుంది. సకాలంలో పేద ప్రజలకు పెన్షన్లు అందించడం తల్లికి వందనం, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇలా ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టడం గొప్ప విషయమని ఆమె వెల్లడించారు. అదేవిధంగా విద్యార్థులకు ఎన్నికల్లో చెప్పిన విధంగా పదిహేను వేల రూపాయలు నగదును 2000 పాఠశాల సదుపాయాలకు మినహాయించి తల్లుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, నాయకులు బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, మత్స్యకార నాయకుడు ఆవుల వాసు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా రవీంద్రబాబు బాధ్యతలు



**సైదాపురం, జులై 2, ప్రభాతవార్త** : సైదాపురం మండలం పూర్తి స్థాయి ఎంపీడీఓగా సీహెచ్ రవీంద్రబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న పురుషొత్తం శివకుమార్ తిరుపతి జిల్లా కోట మండలం ఎంపీడీఓ కార్యాలయంలో ఏవోగా బదిలీపై వెళ్ళడంతో ఓజిలి మండలంలో ఈవోపీఆర్డీగా విధులు నిర్వహిస్తున్న రవీంద్రబాబు సైదాపురం మండలం ఇన్‌ఛార్జీ ఎంపీడీఓగా బదిలీఅయ్యారు. మండల నాయకులు, కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## మోడేగుంట సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి నల్లపరెడ్డి



**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త :** వైసీపీ సీనియర్ నాయకుడు , కోవూరు మండలం మోడేగ్గు గ్రామ పంచాయతీ సర్పంచ్ కోడూరు వెంకటరమణారెడ్డి అనారోగ్యంకు గురై నెల్లూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడం విధితమే. ఈ మేరకు బుధవారం మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి వెంకటరామణారెడ్డిని పరామర్శించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి అందుతున్న వైద్య వివరాలను తెలుసుకుని మరింత మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైసీపీ ప్రభుత్వం చేసిన పనులు తాము చేసినట్టుగా చెప్పుకోవడం కూటమికే సాధ్యం



**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత ఐదేళ్లలో కోవూరు నియోజకవర్గంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేస్తే ప్రస్తుతం ఆ అబివృద్ధి పనులను తాము చేసినట్లుగా చెప్పుకోవడం కూటమి ప్రభుత్వం, ఈవీఎం ఎమ్మెల్యేకే చెందిదని మాజీ మంత్రి , వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అయినా చెప్పుకోదగ్గ సందర్భం ఏదీ లేదన్నారు. కేవలం పింఛన్లనే ఒక పండగలా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. చంద్రబాబు నాయుడుకు టైం బాగుండి ఈవీఎంల ద్వారా ముఖ్యమంత్రి అయ్యారే తప్ప ఇది ప్రజల తీర్పు కాదన్నారు. రాష్ట్రంలోని 40 శాతం మంది ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి పక్షానే ఉన్నారన్నారు. ప్రస్తుతం ఈవీఎం ద్వారా గెలిచిన ఎమ్మెల్యేకు సరైన అవగాహన లేకపోవడంతో ఎవరో రాసిచ్చిన స్లిప్పులను చదివి పాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మన రాష్ట్రంలో 22 మంది ఎంపీలు ఉంటే 17 మంది ఎంపీల దగ్గర నిధులు తీసుకుని వచ్చి కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. తాము చేసిన అభివృద్ధి చూసి ఓర్వలేక నియోజకవర్గంలో తట్టెడు మట్టి కూడా వేయలేదని చెప్పడం ఓనమాలు తెలియని వారికి సరికాదన్నారు. ఈఏడాదిలో కేవలం ఉపాధి హామీ పథకం కింద పనులు చేశారే తప్ప చెప్పుకోదగ్గ శాశ్వతమైన అభివృద్ధి లేదన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాలెం గ్రామంలో కోవూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదివర్తిపాలెం కాజ్‌వే తాము పూర్తి చేస్తామని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఈ ఏడాది కాలంలో ప్రతి నెల పింఛన్ల పంపిణీని పండుగలాగా చేసుకోవడం తప్ప వీరు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ముదివర్తిపాలెం వద్ద కాజ్‌వే ఏర్పాటు చేస్తే ఎంతోమంది రైతాంగానికి ఉపయోగపడుతుందని మాజీ మంత్రి అప్పటి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలుసుకుని ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి మొదటి విడత కింద 92 కోట్లు నిధులతో ఈ కాజ్‌వేకు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నదిపైన కాజ్‌వే ఉందంటే అది కోవూరు నియోజకవర్గంలోని ముదివర్తిపాలెం కాజ్‌వే మాత్రమే అన్నారు. అదేవిధంగా నెల్లూరు– మైపాడు రోడ్డుకు అప్పట్లోనే ప్రసన్నకుమార్‌రెడ్డి 48 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. వీటితో పాటు బుచ్చిరెడ్డిపాలెం ప్రజలకు దాహార్తి తీర్చేందుకు అమృత్ పథకం కింద 85 కోట్లు నిధులతో పనులు ప్రారంభించారన్నారు. ప్రస్తుతం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తిరుగుతున్న పలు రహదారులు కూడా అప్పట్లో తమ ప్రభుత్వంలో ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించారన్నారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం నల్లపరెడ్ల కుటుంబం ద్వారానే జరిగిందన్నారు. ఏపీఎల్‌డీఏ చైర్మన్ విజయకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈవీఎంల ద్వారా గెలిచిన ఈ ఎమ్మెల్యేకు రాజకీయాల్లో ఓనమాలు కూడా తెలియదని, ప్రస్తుతం ఎల్‌కేజీ నుంచి యూకేజీ వరకు వచ్చారన్నారు. ఇప్పటికైనా చేసిన అభివృద్ధిని అభినందించాలేతప్ప గతంలో చేసిన పనులను తామే చేశామని చెప్పుకోవడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జిల్లా యాక్టివ్ కార్యదర్శి నలుబోలు సుబ్బారెడ్డి, డీఎల్‌డీఏ మాజీ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల కన్వీనర్లు మావులూరు శ్రీనివాసులురెడ్డి,అ త్తిపల్లి అనూప్‌రెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, నేతలు షాహుల్, రఫీ, జుబేర్ బాషా, సీనియర్ న్యాయవాది శ్యామాచార్యులు, ఉదయభాస్కర్, విజ యసేనారెడ్డి, హరిరెడ్డి, మాజీ సర్పంచ్ ఉమా, తదితరులు ఉన్నారు.

## పూరిల్లు దగ్ధం



సంగం జులై 2 ప్రభాతవార్త సంగం మండలం అన్నారెడ్డిపాళెం గుంట కట్ట కాలనీ పోలేరమ్మ గుంట వద్ద పూరిల్లుఅగ్నికి ఆహుతి అయింది. ఇంట్లోని వస్తువులన్ని అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సోమశిల నీటిమట్టం

**అనంతసాగరం, జులై2ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 208క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 31.357టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 700, ఎన్ఎఫ్‌సికి 425, పెన్నా డెల్టాకు 2500, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 91.961మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## బుచ్చి, వవ్వేరు బ్యాంకు సందర్శించిన డిసిఒ గురప్ప



**బుచ్చి జులై 2 ప్రభాతవార్త :** జిల్లా సహకార శాఖాధికారి బి.గురప్ప వవ్వేరు కో ఆపరేటివ్ రూరల్ బ్యాంకు, బుచ్చిరెడ్డిపాళెం వ్యవసాయ సహకార పరపతి సంఘంను బుధవారం పరిశీలించారు. సంఘాలలో జరుగుతున్న కంప్యూటరీకరణ 90 శాతం పూర్తి అయిందని ఆయన తెలిపారు. ఒక పై సంఘ లావాదేవిలు ఆన్ లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జులై 5 శనివారం వతేదిన 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవం 2025 రెండు సంఘాలలో నిర్వహించి సంఘం సభ్యులు, విద్యార్దులతో సహకార ర్యాలీ నిర్వహించాలని సూచించారు. అదే విధంగా శనివారం రోజులు డిపాజిట్లు స్వీకరణ మొక్కలు నాటడం కార్యక్రమం కొత్త సభ్యుల అడ్మిషన్, సెవింగ్స్ ఖాతాలు, రికరింగ్ డిపాజిట్లు, స్వీకరించాలని సంఘ సిఇఒలకు సూచించారు. జులై 3 వ తేదిన వవ్వేరు,బుచ్చి సహకార సంఘాలలో అంతర్జాతీయ సహకార దినోత్సవం పురస్కరించుకొని నమూనా మహాజన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. వవ్వేరు బ్యాంకు సిఇఒ శ్రీనివాసులు, బుచ్చి బ్యాంకు సిఇఒ సురేష్‌రెడ్డి తదితరులున్నారు.

## గిరిజన బాలికకు ఎమ్మెల్యే అండదండలు



**ఇందుకూరుపేట, జులై 2, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం కాకర్ల దిబ్బ గిరిజన కాలనీలో గాయపడిన గిరిజన బాలిక ఆరోగ్య సంరక్షణ విషయంలో తన వంతు సేవలందించిన శాసనసభ్యురాలు ప్రశాంతిరెడ్డి కృషిని సేవలను మండల టీడీపీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ రెడ్డితో పాటు టీడీపీ నేతలు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి కోడూరు కమలాకర్‌రెడ్డి తదితర నేతలు ప్రశంసించారు. గత నెల 21వ తేదీ కుటుంబీకుల ఆటవిక చేష్టలకు తీవ్రంగా గాయపడిన మైనర్ బాలిక ఉదంతం ప్రముఖ దినపత్రిక వార్త వెలుగులోకి తెచ్చింది. ఈ విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెంటనే స్పందించి మొదట బాలికను ఇందుకూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది మెరుగైన వైద్యం కోసం అపోలో వైద్యశాలలో చేర్పించి తన సేవా ట్రస్టు ద్వారా బాలికకు చికిత్స అందించడంతో ఆ బాలిక సురక్షితంగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో బయటపడింది. ఆ బాలికను బుధవారం వైద్యశాల నుంచి పంపించడం జరిగింది. శాసనసభ్యురాలు ఈ బాలిక విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు ఆరోగ్య సంరక్షణ విషయంలో నిత్యం వైద్యులతో సంప్రదిస్తూ చికిత్స అందిచడం పట్ల మండల టీడీపీ నేతలు స్థానిక ప్రజలు శాసనసభ్యురాలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శాసనసభ్యురాలిగా నియోజకవర్గ ప్రజల స్థితిగతులను అవసరాలను గుర్తించడంతో పాటు గిరిజన బాలిక సంఘటన తెలిసిన వెంటనే స్పందించడాన్ని వారు స్వాగతించారు. గిరిజన బాలికకు అవసరమైన విద్య ఇతర అవసరాలను నెరవేరుస్తానని చెప్పడం ఎమ్మెల్యే సేవా తత్పరతకు నిదర్శమని మండల టీడీపీ నేతలు కార్యకర్తలు కొనియాడుతున్నారు. మొత్తం మీద గిరిజన బాలిక ఆరోగ్యంతో సురక్షితంగా ఉండడం పట్ల మండల ప్రజలు ప్రశాంతమ్మను దైవంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెజవాడ సుధాకర్‌రెడ్డి, దాసరి విజయ్ కుమార్, లేబూరు ఎంపీటీసీ మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు బాయ్స్ హాస్టల్ నందు ఘనంగా బీఎంఆర్ జన్మదిన వేడుకలు : షేక్ సలీమ్



**నెల్లూరు, జులై 2, ప్రభాతవార్త – వైద్యం** : రాజ్యసభ సభ్యులు శ్రీబీద మస్తాన్‌రావు యాదవ్ జన్మదిన వేడుకలు నెల్లూరు కొండా యపాలెం దగ్గర ఉన్న కాప్స్ సంస్థ(చైల్డ్ అండ్ పోలీసు ప్రాజెక్టు) నందు ఉదయం 7గంటలకు నూరుభాష సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ ఆధ్వర్యంలో పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, ఫోన్ ద్వారా బీఎంఆర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అన్నదాన కార్యక్రమం సంస్థ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు రఘురాం ముదిరాజ్ మాట్లాడుతూ బీద మస్తాన్‌రావు కష్టపడి ఎదిగారని, అన్ని కులాల వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాని, ఆయనకు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పాలమాల శ్రీహరి మాట్లాడుతూ బీద మస్తాన్‌రావు బీసీల ఆశాజ్యోతి అని, వారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. అలాగే నూరుభాషా సంఘ నాయకులు షేక్ మహబూబ్‌భాషా, షేక్ మీరా సాహెబ్, షేక్ మస్తాన్ వలి, షేక్ షరీఫ్, షేక్ మౌలాలి, షేక్ చాంద్ భాషా, షేక్ మస్తాన్‌లు కార్యక్రమంలో పాల్గొని అల్లా బీఎంఆర్ ఎల్లవేళలా నూరుభాషా కులస్తులకు అండగా ఉంటారని, వారికి అల్లా ఆయురారోగ్యాలతో ఉండాలని దువా చేయడం జరిగింది.

## పాఠశాలల సమస్యలపై 3 వ తేది బంద్‌ని జయప్రదం చేయండి



**బుచ్చి జులై 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ప్రవేటు పాఠ శాలల సమస్యలపై జులై మూ డవ తేది బంద్ నిర్వహి స్తు న్నట్లు ప్రవేటు పాఠశాల కర స్పాండెంటట్లు తెలిపారు. శ్రీవి వేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జరిగిన విలేఖర్ల సమావేశంలో జిల్లా నాయ కులు నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు తల్లికి వందనం వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్‌కి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రవేటు పాఠశాలలకు సంబందించి అనేక సమస్యలు ఉన్నాయని వారు తెలిపారు. ముఖ్యమంగా 12,1సి ప్రవేశాలపై మాకు ఏలాంటి అభ్యంతరం లేదు .కానీ గత మూడు సంవత్సరాలు నుండి విద్యార్దుల బకాయిలను చెల్లించలేదు. ఈ సంవత్సరం కూడా ప్రవేశాలకు బలవంతంగా మా పై రుద్దుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఒక్కొక్క విద్యార్ధికి ఒకటో వ తరగతి నుండి 5 వరకు 4500 ఖర్చు పెడుతున్నది ప్రభుత్వం, ఆరో తరగతి నుండి పదో వ తరగతి వరకు 9 వేలు కలిసి పెడుతున్న , మాకు కేవలం అర్బన్ 8 వేలు రూరల్‌లో 6 వేల 500 ఇస్తారని చెప్పి ఇప్పటికి మూడు సంవత్సరాల నుండి ఇవ్వలేదు. ప్రతి పాఠశాలలో పాతిక మంది ఉచితంగా చదువుతున్నారు. ఇది ఎంత వరకు న్యాయం అని వారు ప్రశ్నించారు. అలాగే ప్రతి రోజు విపరీతమైనటువంటి యాప్ అధికారుల వైపు నుండి మాకు బత్తిడి వస్తుందని మాదగ్గర పనిచేసేటువంటి ఉద్యోగస్తులు,ఉపాధ్యాయులు సాయింకాలం ఐదు గంటలకు ఇంటికి వెళ్లి పోతారు అయినా రాత్రి 8 గంటలకి 10 గంటలకు పూర్తి చేయాలని చెప్పి విపరీతమైన బత్తిడి చేస్తున్నారు. ఇది మంచి పద్దతి కాదు. అందుకు నిరసనగా 3వ తేది బంద్ నిర్వహిస్తున్నామని అన్నారు. మా సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించి విద్యలో 45 శాతం ప్రవేటు పాఠశాలల విద్యార్దులు ఈ రాష్ట్రంలో చదువుతున్నారు. వారందరికిన్యాయం చేయ వలసిందిగా ఈ సందర్భంగా మేము ప్రభుత్వాన్ని విద్యాశాఖమంత్రిని కోరుచున్నామని అన్నారు. కోవూరు నియోజకవర్గ గౌరవాధ్యక్షులు రామసుబ్బారెడ్డి, కార్యదర్శి మల్లేశ్వర్‌రెడ్డి, నేలనూతల శ్రీదర్, బుచ్చి నగర అధ్యక్షులుప్రసాద్,మున్నా,రవి, శ్రీనివాస్,కార్పోరేట్‌పాఠశాలల ప్రధానోపాధ్యాయులుకరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

## ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేఖంగా నేడు ప్రయివేట్ విద్యాసంస్థల బంద్



**నెల్లూరు,జులై2 ప్రభాతవార్తవిద్య :** ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం, అధికారులు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణా యాలను వ్యతిరేకిస్తూ నేడు (గురు వా రం) రాష్ట్ర వ్యాప్తంగా తమ విద్యాసం స్థలను మూసివేసి నిరసన చేయను న్నా మని అపస్మా రాష్ట్ర సీనియర్ నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని స్ధానిక శెట్టిగుంటరోడ్డులోని నెహ్రూనికేతన్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్‌టిఈ చట్టాన్ని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పటిష్టంగా అమలుచేయాలనుకోవటం ఆహ్వానించ దగిన అంశమేనన్నారు. రాష్ట్రాల్లో విద్యాభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ, ప్రైవేట్ బాగస్వామ్యం అవసరమన్నారు. ఆర్‌టిఈ చట్టానికి లోబడి తాము ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తమ పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకున్నావాటి అమలులో మాత్రం కొందరు విద్యాశాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శి స్తున్నారన్నారు. అడ్మిషన్స్ ప్రక్రియను సజావుగా సాగిం చాల్సి న అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసు కుంటూ , తొందరపాటు చర్యలకు పాల్పడుతూ ప్రయివేట్ విద్యాసంస్థలయజమానులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, అనుమతులు రద్దుచేస్తామంటూ కూడా అధికారులు కొన్ని విద్యాంస్థలను బెదిరంటం జరిగిందనిఆయన ఆరోపించారు.ఈ ఏకపక్ష నిర్ణయాలను నిరసనగా రాష్ట్రంలోని అపుస్మా, ఇస్మా, సిబిఎస్‌ఈ స్కూల్ అసోసియేషన్ వంటి వి ఏకమై నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేట్ పాఠశాలలను మూసి వేసి ప్రభుత్వానికి తమ ఆవేదన అర్థంఅయ్యేలా చెప్పదలిచామన్నారు. ఇందులో భాగంగా నేడు జిల్లాలోని అన్నీ ప్రయివేట్ పాఠశాలలను స్వచ్ఛందంగా మూసివేయ నున్నామనితెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమకు సహ కరించాలని ఆయనకోరారు.అపుస్మా రాష్ట్రగౌరవసలహాదారులు వెంకట్రామయ్య,జిల్లా గౌరవఅధ్యక్షులు రవీంద ర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్య క్షులు వెంకటాద్రి, నగర అధ్యక్షులు వెంకటేశ్వరర్‌రెడ్డి, శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 4న డీఆర్‌డీఏలో ఎంటర్ప్రైజ్ ఆధారిత శిక్షణా కార్యక్రమం నిర్వహణ



**నెల్లూరు కలెక్టరేట్, జులై 2, ప్రభాతవార్త** జిల్లా గ్రామీణాభివృద్ధి సం స్థ, నెల్లూరు వారి ఆద్వర్యంలో 4వ తేదీ శుక్రవారం సీడాప్, సెంచూరి యన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ద్వారా ఎం టర్ప్రైజ్ ఆధారిత శిక్షణా కార్యక్రమం డిఆర్డిఏ కార్యాలయంలోని మీ టింగ్ హాల్లో నిర్వహిస్తున్న ట్లు గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు కుమారి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంను పైలట్ ప్రాజెక్ట్ క్రింద మొదటిగా నెల్లూరు రూరల్ నియోజికవర్గ యువతకు జులై తేదీ 4న ఉదయం 10.00 గంటలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జాబ్స్ విభాగము. తెలిపారు కావున పై బిజినెస్ యూని ట్ మోడల్స్‌లో ఆశక్తి కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాల్సిందిగా తెలిపారు. మరిన్ని వివరాలకు: 08612321261, 8985120012, 9490080861, 9494753977 చేయవలసిందిగా డిఆర్డిఏ పీడి నాగరాజకుమారి ఓ ప్రకటనలో తెలిపారు.

## సుపరిపాలనలో తొలి అడుగులో సోమిరెడ్డి కుటుంబం



**మనుబోలు జులై 2 ప్రభాతవార్త** మ నుబోలు మండలం కొమ్మలపూడి గ్రా మంలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని సోమిరెడ్డి కు టుంబం ప్రారంభంచింది. గ్రామ నాయ కులు పెద్దఎత్తున బాణా సంచా మేళా తాళాలు పూమాలలు శాలువాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శృతిరెడ్డి ప్రతి మహిళను అప్యాయంగా పలకరించి సంక్షే మ పథకాలు అందుతున్నాయా లేదాఅని అడిగి తెలు సుకున్నారు. ఇంటింట కరపత్రాలు అందజేస్తు కూటిమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు గురించి వివరించారు. శృతిరెడ్డి చేతులు మీదుగా మిని గోకు లంను ప్రారంబించారు. అనంతరం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతు విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అని అన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజల కష్ట నష్టాలు తెలుసుకునేందుకు నెల రోజులు పాటు ప్రజలలోనే ఉంటామని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం హయాంలో వ్యవస్థలన్ని నీర్వీర్యం అయ్యాయయని విమర్శించారు. రాబోయే రోజులలో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, పి రామకృష్ణయ్య,మస్తాన్‌నాయుడు, ఆదిరెడ్డి, ఉమారెడ్డి, ఎంపిటిసి పెంచలయ్య,రమేష్, హరియాదవ్, మధునాయుడు, చేరెడ్డి పద్మనాభరెడ్డి, మోపూరు దనుంజయరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సాని వెంకట రమణయ్య, మండల వ్యాప్తంగా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ చక్రపాణికి ఆత్మీయ పదవివిరమణ సన్మానము



**నెల్లూరు కార్పొరేషన్ జులై 2 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సం స్థలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన దద్దోలు చక్రపాణిని కమిషనర్ వై.ఓ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఇతర విభాగాల అధికారులు ఘనంగా సత్కరించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు గత 43 ఏళ్లుగా విధుల పట్ల చక్రపాణి కనబరిచిన క్రమశిక్షణను ప్రశంసించి, పదవీ విరమణ శుభాకాంక్షలను తెలియజేశారు. ఆత్మీయ పదవి విరమణ వేడుకల్లో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్మోహన్, సిపి హిమబిందు, మేనేజర్ రాజేశ్వరి, సూపర్ ఇంటెండెంట్ నరేంద్ర, ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు శీనయ్య పాల్గొన్నారు.

## గిరిజనుల మధ్య బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలు



**కావలిరూరల్, జులై2 ప్రభాతవార్త** బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలు కావలి రూరల్ మండలం ఆనెమడుగు, సర్వాయపాలెంవద్ద గల గిరిజకాలనీలోని గిరజనుల మధ్య బీద మస్తాన్‌రావు అభిమాని గోళ్ల మురళి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. దాదాపు 250 మంది గిరిజనుల సమక్షంలో భారీ కేక్‌ను కట్‌చేసి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎఎంసి ఛైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నగళ్ల శ్రీనివాసకిరణ్‌లు పాల్గొని మాట్లాడారు. బీద మస్తాన్‌రావు ఎంతో మంది నిరుద్యోగులకు వివిధ విభాగాల్లో ఉద్యోగాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని తెలియచేశారు. ఉచిత కంటివైద్యశిబిరాలు నిర్వహించి మందులు, కంటి అద్దములు అందచేసి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించి పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. బీద మస్తాన్‌రావు ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, చలపతిరావు, శేషుయాదవ్, గాదంశెట్టి వేణుగోపాల్, పాదర్తి నాగరాజు, ఎన్.శ్రీనివాసులు, శివకృష్ణ, టిసి.మాల్యాద్రి, సయ్యద్ ఘనిబాష, గిరిజనకాలనీవాసులు పాల్గొన్నారు.